# విద్యార్థులు రక్తదానం..అభినందనీయం



రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందిస్తున్న వైస్ చాన్సలర్ కిషన్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ : విద్యార్థులు రక్తదానం చేయడం అభినందనీయమని జేఎన్టీయూహెచ్ వైస్‌చాన్సలర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం యూనివర్సిటీలోని ఎస్‌బీఐ 70వ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని.. యూనివర్సిటీ ఎన్‌ఎస్ఎస్ సెల్, నిలోఫర్ వైద్యశాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ హెల్త్‌సెంటర్లో రక్తదాన శిబిరాన్ని వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. రక్తదానం అనేది గొప్ప మానవత సేవ అని, విద్యార్థులు రక్తదానం చేయడంలో ముందుండాలని సూచించారు. శిబిరంలో 150 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, రక్తదానం చేయగా.. వారికి ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి ప్రమాణపత్రం, ఎస్‌బీఐ నుంచి రూ.500 గిఫ్ట్‌వోచర్ అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో - ఆర్డినేటర్ శోభారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్‌బీఐ వర్సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సమాజంపై తమ బాధ్యతను విద్యార్థులు గుర్తించాలన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 150 మంది అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎస్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన విద్యార్థికి ధ్రువపత్రం అందిస్తున్న వీసీ ప్రొ.కిషన్‌కుమార్‌రెడ్డి

# జేఎన్‌టీయూహెచ్‌లో రక్తదానం

బాలానగర్: ఎస్‌బీఐ 70వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని జేఎన్టీయూ, ఎస్‌బీఐ సంయుక్తాధ్వర్యంలో జేఎన్టీయూలోని హెల్త్ సెంటర్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదాతలకు ఎస్‌బీఐ తరఫున రూ. 500 విలువైన గిఫ్ట్ ఓచర్, సర్టిఫికెట్‌ను జేఎన్‌టీయూ వీసీ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభారాణి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాతలకు సర్టిఫికెట్, గిఫ్ట్ ఓచర్‌ను అందజేస్తున్న దృశ్యం